# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 50 | పేజీలు: 4 | వెల: రూ.4/- | ఆదివారం 12 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## మేడారం పనులు సొంత కంపెనీకి

### మంత్రి పొంగులేటిపై ఖర్గేకు ఫిర్యాదు చేసిన కొండా మురళి

హైదరాబాద్, అక్టోబర్ 11 (నమస్తే ఉదయం)



వరంగల్ రాజకీయాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జోక్యం చేసుకుంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత కొండా మురళి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఫిర్యాదు చేశారు. పొంగులేటి తన సొంత కంపెనీకి మేడారం పనులను ఇప్పించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌కు కూడా కొండా మురళి ఫిర్యాదు చేశారు.

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం!

### హైకోర్టు స్టేతో సుప్రీంలో సవాల్

### 42శాతం బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం

### పార్టీ నేతలు, మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్





హైదరాబాద్, అక్టోబర్ 11 (నమస్తే ఉదయం)

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 రిజర్వేషన్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసి ఎన్నికల నిర్వహణకు అనుమతించాలని కోరనుంది. ఎన్నికల ప్రక్రియ, నామినేషన్ల స్వీకరణ కూడా ప్రారంభమైనందున ఇందులో హైకోర్టు జోక్యం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో వాదించనుంది. జీవో 9ను అమలు చేయాలని కోరనుంది. సుప్రీంకోర్టుకు వెళ్లే అంశంపై కాంగ్రెస్ నేతలు జూమ్ సమావేశం నిర్వహించారు. సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో మాట్లాడారు. హైకోర్టు స్టే నేపథ్యంలో స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయిచింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింగ్వి తదితరులు జూమ్ మీటింగ్ లో మాట్లాడారు. హైకోర్టు స్థానిక సంస్థలు ఎన్నికల నోటిఫికేషన్, జీవో 9 మీద స్టే ఇవ్వడంపై తదుపరి చర్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. జీవో 9 ని అమలు చేసేందుకు సుప్రీం కోర్ట్ తలుపు తట్టాలని నిర్ణయానికి వచ్చారు.



### మెగా టెక్స్‌టైల్ పార్కులో

## ఉత్పత్తి

### ఎక్స్ వేదికగా కెటిఆర్ హర్షం

హైదరాబాద్, అక్టోబర్ 11 (నమస్తే ఉదయం)

వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో ఉత్పత్తిపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. మొదటి యూనిట్ ఉత్పత్తి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ మార్కెట్లకు టీషర్టులు ఎగుమతి చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో 2023లో కాకతీయ టెక్స్‌టైల్ పార్కులో ఫ్యాక్టరీలకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. 11 యంగ్ వన్ కార్పొరేషన్ ఫ్యాక్టరీలకు భూమిపూజ చేశామన్నారు. అన్ని యూనిట్లు ప్రారంభమైతే.. వరంగల్ ప్రధాన వస్త్ర కేంద్రంగా మారుతుందని వివరించారు. 'వ్యవసాయం నుంచి ఫ్యాషన్' నినాదంతో టెక్స్‌టైల్ పార్కును స్థాపించినట్లు కేటీఆర్ చెప్పారు.



### ప్రతిపక్ష కూటమితో

## కుదరని పొత్తు

### బీహార్‌లో 100 స్థానాల్లో పోటీకి ఎంఐఎం సిద్ధం!

హైదరాబాద్, అక్టోబర్ 11 (నమస్తే ఉదయం)

బీహార్లో అసెంబ్లీ ఎన్నికల జోరు ఊపందుకుంది. దాంతో పార్టీల మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ఈ క్రమంలో అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని MIM పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. బీహార్ ఎన్నికల్లో ఏకంగా 100 స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ప్రతిపక్ష మహాఘట్బంధన్‌లో చేరడం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఒంటరిగా తమ బలాన్ని నిరూపించుకోవాలని ఎంఐఎ నిర్ణయించింది. ఈ పరిణామం బీహార్ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఐదురెట్లు ఎక్కువ స్థానాల్లో పోటీకి దిగుతున్నామని ఎంఐఎం బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ చెప్పారు. రాష్ట్రంలో ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ కూటములకు ప్రత్యామ్నాయంగా మూడో రాజకీయ శక్తిగా ఎదగడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మా సత్తాను ప్రత్యర్థులకు చూపిస్తామని, మా బలాన్ని తక్కువ అంచనా వేయలేరు" అని ఆయన అన్నారు.

# వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక

### ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి

### ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించాలి

### జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, గ్రామీణ రంగానికి ప్రయోజనం

### సాగు వ్యయం తగ్గించేందుకు

### ఐదేళ్లలో రూ.13లక్షల కోట్ల సబ్సిడీ

### ప్రధానమంత్రి ధన్ ధాన్య

### కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ



న్యూఢిల్లీ, అక్టోబర్ 11 (నమస్తే ఉదయం)

దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో ..మిగతా 2లో



## 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

### బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర

### టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు

హైదరాబాద్, అక్టోబర్ 11 (నమస్తే ఉదయం)

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మరోసారి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలుపై హైకోర్టు స్టే ఇచ్చినందున సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అక్కడ వెసులు బాటు దొరుకుతదని ఆశిస్తున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లు ఆపటంలో అసలైన ముద్దాయి బీజేపీ అని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. గవర్నర్ దగ్గర బిల్లుని పెండింగ్ లో ఉంచారని.. గవర్నర్‌ను నియమించేది ఎవరని ప్రశ్నించారు. మూడు చట్టాలు ఒక ఆర్డినెన్సు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. బీసీలకు నోటి దాకా వచ్చిన ఫలాలను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉందన్న ఆయన.. మోదీ బీసీ ప్రధాని అని చెప్పుకునే బీజేపీ నేతలు, బీసీ రిజర్వేషన్ బిల్లుపై ఎందుకు ఒత్తిడి తీసుకురావటం లేదు? అని ప్రశ్నించారు.

### ఆల్మట్టి ఎత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ

## అంగీకరించం

### పదేళ్లలో కాళేశ్వరం కడితే.. మూడేళ్లకే కూలింది

### మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్

హనుమకొండ, అక్టోబర్ 11 (నమస్తే ఉదయం)



తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు తాము పోరాడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఇప్పటికే లిఖిత పూర్వక ఫిర్యాదు చేశామని చెప్పారు. అలాగే ఆలమట్టి ఎత్తు పెంపునకు వ్యతిరేకంగా కూడా తాము ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో కట్టకుండా చూస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. అయితే నీటి పంపకాల పంచాయతీలో మంత్రి హోదాలో హాజరైన ఏకైక వ్యక్తిని తానేనని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మీరు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికి రాకుండా పోయిందంటూ హరీశ్ రావుకు చురకలంటించారు. ఈ 22 నెలల్లో కాళేశ్వరం ప్రాజక్ట్ నయాపైసా కూడా పనికి రాలేదన్నారు. మంత్రి సీతక్కతో కలిసి హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉండి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నుంచి చుక్కనీరు లిఫ్ట్ చేయకుండా మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడో పంటలో కూడా భారతదేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 108.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పడుతోంది. దాంట్లో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయబోతోంది.

### ప్రధాని మోదీని కలిసిన

# రామ్ చరణ్, ఉపాసన

### ఆర్చరీ లీగ్‌పై ప్రత్యేక చర్చ

### కొత్తగా ప్రారంభించిన ఆర్చరీ లీగ్ విజయంపై చర్చ

### విలువిద్యను దేశవ్యాప్తంగా ప్రోత్సహించడమే లక్ష్యం

### లీగ్‌లో ఆరు రాష్ట్రాల జట్లు

### భేటీకి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్



హైదరాబాద్, అక్టోబర్ 11 (నమస్తే ఉదయం)

టాలీవుడ్ అగ్రహీరో, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఆయన అర్ధాంగి ఉపాసన కొణిదెల శనివారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఇటీవల తాను ప్రారంభించిన ఆర్చరీ (విలువిద్య) లీగ్ విజయవంతమైన నేపథ్యంలో ప్రధానిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు రామ్ చరణ్ తన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ సమావేశంలో, భారతదేశంలో విలువిద్యకు పూర్వ వైభవం తీసుకువచ్చే లక్ష్యంతో ప్రారంభించిన ఆర్చరీ లీగ్ గురించి ప్రధాని మోదీకి వివరించినట్లు తెలుస్తోంది. దేశంలో ఈ క్రీడను మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడం, యువతను ప్రోత్సహించడం వంటి అంశాలపై వీరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ప్రధానితో చరణ్, ఉపాసన దంపతులు ఎంతో ఉత్సాహంగా మాట్లాడుతున్న దృశ్యాలు ఫొటోలలో కనిపించాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ధనుస్సు చేతబట్టారు. భారత్‌లో ఐపీఎల్, ప్రో కబడ్డీ లీగ్‌ల తరహాలోనే విలువిద్య కోసం ప్రత్యేకంగా 2025లో తొలిసారిగా ..మిగతా 2లో

# వ్యవసాయ వర్శిటీ బొటానికల్ గార్డెన్‌కు కొత్త కళ

**ఉప కులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య**

బుద్వేల్, అక్టోబరు 11 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్ లోని 46 ఎకరాలలో విస్తరించి ఉన్న బొటానికల్ గార్డెన్ లో 10వేల ఔషధ మొక్కలు నాటడానికి అధికారులు శ్రీకారం చుట్టారు. ప్రముఖ కార్పొరేట్ కంపెనీ అయిన ఆర్సిజియం సహకారంతో నిర్మాణ్ సంస్థ, విశ్వవిద్యాలయంలు కలసి వివిధ ఔషధ మొక్కల వనం ఏర్పాటు లో బాగంగా ఈ మొక్కలను నాటనున్నారు. వివరాలను వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య వెల్లడించారు. వర్శిటీ బొటానికల్ గార్డెన్ గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురై నిరుపయోగంగా మారిందన్నారు. 50 సంవత్సరాల క్రితం విశ్వవిద్యాలయంలో ఉన్న బొటానికల్ గార్డెన్ లో ఎన్నో ప్రముఖ చలన చిత్రాల షూటింగ్ జరగడానికి ఉపయోగపడిందన్నారు. ప్రముఖ నటులైన కమలహాసన్, సావిత్రి, వాణిశ్రీ, విజయశాంతి తదితరులు ఇక్కడ జరిగిన షూటింగ్ లలో పాల్గొన్నారన్నారు. ఎంతో మంది పీజీ, పీహెచ్ డీ విద్యార్థులు, శాస్త్రవేత్తలు పరిశోధనలు చేయడానికి ఉపయోగకరంగా ఉండిందన్నారు. అలాంటి బొటానికల్ గార్డెన్ నిర్లక్ష్యానికి గురి కావడంతో సెప్టెంబరు 7వ తేదీన ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి బొటానికల్ గార్డెన్ నుంచి వన మహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అదే రోజు హెచ్ఎండీఏ సహకారంతో మూడు ఎకరాలలో 1500ల వివిధ రకాలైన అటవీ జాతి మొక్కలను నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్, ఆర్సీజియం ప్రతినిధులు మనిదీప, సుజిత, నిర్మాణ్ సంస్థ నుంచి మయూర్, తిరుపతి లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య..


మొక్కలు నాటుతున్న ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు


ధన్ ధాన్య కృషి యోజన పథకానికి జిల్లా ఎంపికైనందున వర్చువల్ గా ప్రారంభిస్తున్న మోడీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ఇతరులు

## ధన్ ధాన్య కృషి యోజన పథకానికి ఎంపికైన జనగామ జిల్లా

**ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ**

**తెలంగాణ నుండి ఎంపిక అయిన జిల్లాలో జనగామ ఒకటి**

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11(నమస్తే ఉదయం): వ్యవసాయ ఉత్పాదకత పెంపు, నీటిపారుదల సౌకర్యాల మెరుగుదల, రైతులకు సులభతర రుణాల కల్పన మొదలగు అంశాల తో రూపొందించిన... ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకానికి దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన 100 జిల్లాల్లో అమలు చేసేందుకు ఢిల్లీ నుండి వర్చువల్‌గా దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ పథకాన్ని శనివారం ప్రారంభించారు .ఈ ప్రారంభ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని.. కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో...జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, వ్యవసాయ, అనుబంధ శాఖ అధికారులు, పాక్స్ చైర్మన్, సీఈఓ, సంఘ సభ్యులు, ఆయిల్ ఫెడ్ అధికారులు, ఐకేపీ మహిళలు, అన్ని మండలాల నుండి రైతులు వీక్షించారు.


సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
జనగామ జిల్లా ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య


## ఘనంగా జనగామ జిల్లా ఆవిర్భావ సంబరాలు

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11(నమస్తే ఉదయం): జనగామ జిల్లా కేంద్రంలో సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఎన్ఎంఆర్ గార్డెన్స్ లో జనగామ జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళంపల్లి రాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పసునూరి రవీందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ జనగాం జిల్లా కోసం ఘనపూర్ ప్రజలు గొప్ప పోరాటం చేశారని, 5 మండలాలు జనగామ జిల్లాలో కలిపామని ఎప్పటికీ తన వంతుగా జనగామ జిల్లా కేంద్రం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యమకారులపై కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఏర్పాటు కోసం పోరాడిన ఉద్యమకారులకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు డాక్టర్ రాజమౌళి, మెడ శ్రీనివాస్, ధర్మపురి శ్రీనివాస్, రెడ్డి రత్నాకర్ రెడ్డి, జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వర్, పిట్టల సురేష్, మాజిద్, ఆలేటి సిద్ధిరాములు, రాగళ్ళ ఉపేందర్, చారి తదితరులు పాల్గొన్నారు.


నాటక ప్రదర్శనకు మాజీ మంత్రి మల్లారెడ్డికి ఆహ్వాన పత్రిక అందించిన సంఘం సభ్యులు

## నేడే అంబేద్కర్ జీవిత చరిత్రపై నాటక ప్రదర్శన

మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ మున్సిపల్ ) అక్టోబర్ 11 (నమస్తే ఉదయం) :- ఘట్కేసర్ లో షెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ జీవిత చరిత్రపై నాటక ప్రదర్శన ఉంటుందని సమస్థ అధ్యక్షులు కడప ఈశ్వర్ అన్నారు. శనివారం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కడప ఈశ్వర్ మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డిని కలిసి అంబేద్కర్ జీవిత చరిత్ర పై నాటక ప్రదర్శనకు వచ్చేందుకు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా కడప ఈశ్వర్ మాట్లాడుతూ నెల 12వ తేదీన ఘట్కేసర్ పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని మండపంలో షెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ( సిల్వర్ జూబ్లీ ) వేడుకలు ఉన్నాయని చెప్పారు. సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారితో " సంగం చరణం గచ్చామి " అంబేద్కర్ జీవిత చరిత్ర ఆయన లక్ష్యసాధనపై పూర్తి ప్రదర్శన జరుగుతుందని ఈశ్వర్ తెలిపారు. మహత్తర కార్యానికి ఘట్కేసర్ ప్రజలు పాల్గొని వీక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం తో పాటు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.


బిసి బిల్లు స్టేపై విలేకరులతో మాట్లాడుతున్నా మహాదేవుని శ్రీనివాస్

## బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజీనామా చేసి బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయాలి

**బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు అగ్రకులాల కుట్ర**

**42 బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే విధించడం బాధాకరం**

**బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలి.**

**కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు- మహాదేవుని శ్రీనివాస్**

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11(నమస్తే ఉదయం): బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు రాజీనామా చేసి బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయాలని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డుకునేందుకు అగ్రకులాలు కుట్ర చేస్తున్నాయని మహాదేవుని శ్రీనివాస్ మండిపడ్డారు. శనివారం కొమురవెల్లి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 60 కి దగ్గరలో ఉన్న బీసీల జనాభా కి 42 శాతం రిజర్వేషన్లు సాధనకు కృషి జరుగుతుంటే ఓర్వలేని కొంతమంది కోర్టు ద్వారా అడ్డుకొని బీసీల పొట్ట కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అగ్రకులాల కోసం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు తెస్తే ఏ ఒక్కరు కూడా వ్యతిరేకించలేదని గుర్తు చేశారు. బీసీ సమాజంలో ఎంతోమంది పేదలు ఉన్నారని వారికి మేలు చేసేటువంటి 42 రిజర్వేషన్లను అడ్డుకోవడం దుర్మార్గమైందని అభివర్ణించారు. 42 రిజర్వేషన్ల విషయమై హైకోర్టు స్టే యివ్వడం బాధాకరమన్నారు. రిజర్వేషన్ల అడ్డుకునే కుట్రను ప్రతి ఒక్క బీసీ నాయకుడు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమం తో పాటు ఎన్నో ఉద్యమాల్లో ముందున్న బీసీలు నేటికీ హక్కుల సాధన కోసం రిజర్వేషన్ల కోసం ఉద్యమించాల్సిన పరిస్థితి ఉందని వాపోయారు. బీసీ ప్రజలంతా చైతన్యమై రిజర్వేషన్ల సాధనకు ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు 50 శాతానికి ఉంచకుండా పరిమితి విధిస్తూ గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2018 లో చేసిన చట్టం బీసీలకు ఉరితాడైందని మండిపడ్డారు. బీసీలకు 42 రిజర్వేషన్ ఉంటే హైకోర్టులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదన్నారు..

## వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక

**మొదటి పేజీ తరువాయి...**

పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే.. తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణతో రైతులు, దేశం లోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయం పై ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే లెక్కలేనని సంస్కరణలు తెచ్చామని చెప్పారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు రెట్టింపయ్యాయని, ఆహారధాన్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరాదని సూచించారు.



## ప్రధాని మోదీని కలిసిన రామ్ చరణ్, ఉపాసన

**మొదటి పేజీ తరువాయి...**

ఆర్చరీ లీగ్‌ను ఢిల్లీలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ, తమిళనాడు, ఝూరండ్, మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్ సహా మొత్తం ఆరు రాష్ట్రాల జట్లు పోటీపడ్డాయి. దేశీయ క్రీడలను ప్రోత్సహించేందుకు రామ్ చరణ్ ముందుకు రావడం, ఈ లీగ్‌కు విశేష ఆదరణ లభించడం గమనార్హం. ఈ లీగ్ విజయం గురించి ప్రధాని దృష్టికి తీసుకెళ్లడం ద్వారా ఈ క్రీడకు జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభిస్తుందని పలువురు భావిస్తున్నారు.

# పీఎం ధన్ ధాన్య కృషి యోజన ప్రారంభం సందర్భంగా రాజేంద్రనగర్‌లో రైతులకు విత్తనాల పంపిణీ


శాస్త్రవేత్తలు, రైతులనుద్దేశించి మాట్లాడుతున్న చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి


రైతులకు చిరుధాన్యాల విత్తనాలను పంపిణీ చేస్తున్న చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఐఐఎం ఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి



రాజేంద్రనగర్ వెటర్నరీ కళాశాలలో పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని వీక్షిస్తున్న శాస్త్రవేత్తలు


రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేస్తున్న ఐ ఐ ఆర్ ఆర్ ఇంచార్జి డైరెక్టర్ డాక్టర్ మహేంద్ర కుమార్

**కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శాస్త్రవేత్తలు**

బుద్వేల్, అక్టోబరు 11 (నమస్తే ఉదయం): ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన (పీఎం డీడీకెవై) కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ లోని భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐసీఏఆర్) లలో శనివారం పలు కార్యక్రమాలను చేపట్టారు. న్యూ ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రారంభించిన ఈ పథకాన్ని ఆన్ లైన్ లో రైతులతో కలసి ఆయా పరిశోధన సంస్థల శాస్త్రవేత్తలు, విద్యార్థులు వీక్షించారు. జాతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ (ఐఐఎంఆర్)లో రైతులకు చిరుధాన్యాల విత్తనాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో పాటు ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి, డాక్టర్ సంగప్ప లు పాల్గొన్నారు. జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్) లో రైతులకు మూడు కిలోల చొప్పున నాణ్యమైన వరి విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఇంచార్జి డైరెక్టర్ డాక్టర్ మహేంద్రకుమార్, శాస్త్రవేత్తలు డాక్టర్ నీరజ, డాక్టర్ పద్మకుమారి, డాక్టర్ జ్యోతి భద్రీ, డాక్టర్ ప్రసాద్ బాబు, డాక్టర్ అబ్దుల్ ఫియాజ్, డాక్టర్ అంతుల్ వారిస్ పాల్గొన్నారు. రాజేంద్రనగర్ లోని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వాహణ ఆకాడమి (నార్మ్) లో ప్రధాన మంత్రి ధన్ దాన్య కృషి యోజన పథకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమ ంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ వి.రామసుబ్రమణ్యం, డాక్టర్ రమేశ్ నాయక్ లు పాల్గొన్నారు. రాజేంద్రనగర్ పశువైద్య కళాశాలలో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని శాస్త్రవేత్తలు వీక్షించారు. ఈ కార్యక్రమంలో పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధురి లతో పాటు డాక్టర్ సీహెచ్ సత్యనారాయణ, డాక్టర్ సీహెచ్ రామక్రిష్ణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా పప్పు ధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తి పెంపు, వ్యవసాయ రంగాభివృద్ధికి రూ.42వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రధాన మంత్రి ప్రారంభించారని తెలిపారు.

# యువత గంజాయి, మత్తు పదార్థాలు, బెట్టింగ్ యాప్స్‌కు దూరంగా ఉండాలి

**తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి**

**బెట్టింగ్ యాప్స్‌లో డబ్బులు పోగొట్టుకొని యువత డిప్రెషన్‌లోకి వెళ్ళవద్దు**

**వరంగల్ వెస్ట్ జోన్ డీసీపీ రాజామహేంద్రనాయక్**

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11(నమస్తే ఉదయం): యువత గంజాయి, మత్తు పదార్థాలు, బెట్టింగ్ యాప్స్ కు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు కన్నా కలలను సాకారం చేయాలని, బెట్టింగ్ యాప్స్ లో డబ్బులు పోగొట్టుకొని యువత డిప్రెషన్ లోకి వెళ్ళవద్దని, మత్తుకు అలవాటు పడకుండా ప్రశాంత జీవితం గడపాలని వరంగల్ వెస్ట్ జోన్ డిసిపి రాజమహేందర్ నాయక్ అన్నారు. శనివారం సాయంత్రం సీఐ సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన పట్టణం లోని వీవర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన గంజాయి మత్తు పదార్థాలు బెట్టింగ్ యాప్స్ పైన అవగాహన సదస్సులో వెస్ట్ జోన్ డీసీపీ మాట్లాడుతూ యువత




గంజాయి మత్తు పదార్థాలు బెట్టింగ్ యాప్స్ పైన అవగాహన సదస్సు లో మాట్లాడుతున్న డీసీపీ రాజామహేంద్ర నాయక్

ముఖ్యంగా బెట్టింగ్ యాప్స్ లో డబ్బులు పోగొట్టుకొని డిప్రెషన్ లోన్ అయ్యి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఉన్నాయన్నారు. యువత తల్లిదండ్రులు కన్న కలలు నెరవేరాలంటే యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని, చెడు మార్గం ఎంచుకోవద్దని మంచి మార్గంలో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు, ఎవరైనా చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,. గంజాయి విక్రయించిన, సేవించిన, కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు, మహిళలు నిర్భయంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు, సమాజంలో చెడును ఎదిరించి మంచిని ప్రోత్సహించాలని, , శాంతిభద్రతలు కూడా సక్రమంగా ఉంటాయని ప్రతి పౌరుడు గుర్తించాలని అన్నారు, సమయపాలన లేకుండా పోలీసులు 24 గంటలు ప్రజలకు సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నారని గుర్తించాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల ప్రవర్తన పై ఓ కన్ను వేసి ఉండాలని చెడు దారులకు ప్రయాణించకుండా పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ పండరి నితిన్ చేతన్, ఎస్సై రాజేష్ కుమార్, మరియు పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున వివర్స్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# గంజాయి డ్రగ్స్, డ్రంక్ అండ్ డ్రైవ్

**సైబర్ క్రైమ్, ఫోక్సో 100 డయల్ పై ప్రతి గ్రామంలో అవేర్నెస్ ప్రోగ్రాం**

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11(నమస్తే ఉదయం) డిజిపి ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గద్వాల రూరల్ ఎస్.ఐ సిహెచ్ శ్రీకాంత్ పర్యవేక్షణలో ప్రతి గ్రామంలో గంజాయి డ్రగ్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, సైబర్ క్రైమ్, ఫోక్సో మరియు 100 డయల్ పై గత వారం రోజుల నుంచి ప్రతి గ్రామంలో అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగిందని రూరల్ ఎస్.ఐ సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు. గ్రామంలో ఉండే యువకుల నుంచి పెద్దవాళ్ల వరకు ఈ చట్టాలపై అవేర్నెస్ కార్యక్రమం ప్రతిరోజు ఒక గ్రామంలో ఏర్పాటు చేస్తున్నామని యువత గంజాయి డ్రగ్స్ కు అలవాటు పడవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, నేర ప్రవృత్తికి సంబంధించి, అమ్మాయిలను వేధిస్తే దీనికి సంబంధించిన ఫోక్సో చట్టం మరియు ఏదైనా ఆపద అని తెలిస్తే 100 డయల్ కు ప్రతి ఒక్కరు ఫోన్ చేయవచ్చు అని అన్ని విషయాలపై అవేర్నెస్ కార్యక్రమాల తో ప్రజలకు వివరించడం జరిగిందని గద్వాల రూరల్ ఎస్.ఐ సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు. ఇటి కార్యక్రమంలో రూరల్ ఎస్.ఐ సిహెచ్ శ్రీకాంత్ తో పాటు రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




నూతన డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక కోసం పార్టీ శ్రేణుల నుండి అభిప్రాయం తీసుకుంటున్న ఏఐసీసీ, పీసీసీ అబ్జర్వర్స్

# జనగామ జిల్లా నూతన డిసిసి అధ్యక్షుడి ఎన్నికకు కసరత్తు

**పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తెలుసుకుంటున్న ఏఐసీసీ, పీసీసీ అబ్జర్వర్లు**

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11(నమస్తే ఉదయం): సంఘటన్ సృజన్ అభియాన్ - తెలంగాణ కార్యక్రమం థీమ్‌తో టీపీసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా శాఖ నూతన అధ్యక్షుడి ఎన్నిక కోసం అధిష్టానం శనివారం కసరత్తును ప్రారంభించింది. అందులో భాగంగా డిసిసి అధ్యక్షుడు మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ అబ్జర్వర్లు ఎమ్మెల్యే శంకరయ్య, ఎం.డి.అవేజ్, శ్రీకాంత్ యాదవ్, జువ్వాడి ఇంద్ర పాల్గొని దరఖాస్తు ఫారం ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అబ్జర్వర్లు మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారానే ఎంపిక చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ స్ఫూర్తితో ఏఐసీసీ అబ్జర్వర్లు తెలంగాణలోని ప్రతి జిల్లాలో నాయకులతో నేరుగా మాట్లాడి అభిప్రాయాలను సేకరిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్ష పదవికి ఆసక్తి గల ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రతి నాయకుడితో తాము వ్యక్తిగతంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంటామని తెలిపారు. సేకరించిన సమాచారాన్ని టీపీసీసీ, ఏఐసీసీకి నివేదిస్తామన్నారు. ప్రస్తుత జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కూడా అధికారికంగా తన దరఖాస్తును ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ఘట్కేసర్‌లోని గురుకుల పాఠశాలలో సమావేశమైన కాంగ్రెస్ నాయకులు...

# గురుకుల పాఠశాల కళాశాలని పరిరక్షిస్తాం

**మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఘట్కేసర్ మున్సిపల్) అక్టోబర్ 11 (నమస్తే ఉదయం): ఘట్కేసర్ మున్సిపాలిటీలోని గురుకుల్ పాఠశాల కళాశాలల ను కాపాడుతామని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్పెద్ది సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఘట్కేసర్ లో ఉన్న ప్రభుత్వ గురుకుల పాఠశాల కళాశాలలను కాపాడుతామని అన్నారు.అబ్బ సాని యాదగిరి యాదవ్ గారు ఆధ్వర్యంలో ఈరోజు గురుకుల్ పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాకు అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మాజీ చైర్మన్ పావని జంగయ్య యాదవ్ ఘట్కేసర్ పట్టణ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలు యాదవ్ లు పాఠశాలకు వచ్చి విద్యార్థులను తో మాట్లాడి గురుకుల్ ను సందర్శించడం జరిగింది, అలాగే ఉపాధ్యాయులతో మాట్లాడి వారి యొక్క సమస్యలు అలాగే పిల్లలకు సమస్యలు తెలుసుకొని అతి త్వరలోనే మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్. మాజీ ఏమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిర్ల శ్రీధర్ బాబు, కొండ సురేఖలను గురుకుల్ పాఠశాల కళాశాల రమ్మని ఆహ్వానిస్తాం, ఈ యొక్క గురుకుల్ ఆస్తులను, అలాగే ఎలా అభివృద్ధి చేయాల్నో కాంగ్రెస్ పార్టీ బాధ్యత తీసుకుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డనరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకూరి మచందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మండల్ రైతు సమాన సమితి మాజీ అధ్యక్షులు కొంతం అంజిరెడ్డి రెడ్డి, సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, ఘనపూర్ మాజీ సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కడుపులో మల్లేష్,మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్, కీసరగుట్ట మాజీ డైరెక్టర్ మెరుగు నరేష్ గౌడ్, ఉపాధ్యక్షులు కూరుబోతు నాగరాజ్, డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, బి బ్లాక్ ఎస్సీ సెల్ కార్యదర్శి మేకల సునీల్, యువజన కాంగ్రెస్యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి,బిసి సెల్ అధ్యక్షులు గాజుల వీరేందర్ యాదవ్, మైనార్టీ అధ్యక్షులు ఫారుక్ బాయ్, సీనియర్ నాయకులు కట్కూరి నర్సింగరావు, మెట్టు మల్లేష్ యాదవ్, వేముల గోవర్ధన్ గౌడ్, కాలనీ పెద్దలు కేశవపట్నం ఆంజనేయులు, శశిధరన్, దంతాల అనిల్ కుమార్, నాగభూషణం చారి, మనుక కుమార్ యాదవ్, గోరకంటి రవీందర్,సార్ శ్రీనివాస్ గౌడ్ శివరాత్రి సురేష్,లంబ లక్షణ్ యాదవ్, హైమద్ భాయ్, రాజబోయిన రాంచంద్ర యాదవ్,నాంపల్లి సంతోష్, సిల్వరి గురుదేవ్,శ్రీను పాల్గొన్నారు.




# ఎర్రవల్లి శ్రీ సరస్వతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ టోర్నమెంట్

ఎర్రవల్లి, అక్టోబర్ 11(నమస్తే ఉదయం) ఎర్రవల్లి మండల కేంద్రంలోశ్రీ సరస్వతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సి బి ఎస్ సి నందు అథ్లెటిక్స్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి క్రీడాకారులందరికి శుభాకాంక్షలు తెలియపరుస్తూ వారందరికీ క్రీడలపట్ల మెలకువలు తెలియపరుస్తూ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న నాలుగు పాఠశాలలకు సంబంధించిన సరస్వతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించడం ఆనందదాయకము అంటూ క్రీడా స్పూర్తి పెంపొందించుకోవడం వలన మానసిక ఉల్లాసాన్ని ఇస్తుందని ప్రతి విద్యార్థి క్రీడల వలన ఫిజికల్‌గా జ్ఞాపకశక్తి కూడా మెరుగుపడుతుందని ప్రతి ఒక్కరూ క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించవచ్చని చైర్మన్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. పండగ వాతావరణంలో జరుగుతున్న సంబరంలో అనిపించింది అని కూడా మీరందరూ పాఠశాలలకు రెండవ శనివారం సెలవు దినముగా ప్రకటించిన కూడా సెలవు తీసుకోకుండా క్రీడలపై ఉన్న ఆసక్తి మీ అందరిని చూస్తా ఉంటే మీరందరు ప్రతిభవంతుల అవుతారని అన్నారు.అథ్లెటిక్స్ పోటీలలో విజేతలుగా బాల బాలికల విభాగంలో శ్రీ రాఘవేంద్ర హై స్కూల్ శాంతినగర్ విద్యార్థులు మొదటి స్థానాలను కైవసం చేసుకున్నారు. రెండవ బహుమతులు ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ ఏసీ క్యాంపస్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. గెలుపొందిన వారికి సిల్డ్ మరియు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి శ్రీ సరస్వతి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీమతి మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ నందిని కేని, మరియు ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పీసీసీ కో ఆర్డినేటర్‌గా కొండకళ్ల నాగేందర్ రెడ్డి

బుద్వేల్, అక్టోబరు 11 (నమస్తే ఉదయం ): ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్త గూడెం జిల్లాల పీసీపీ కో ఆర్డినేటర్ గా రాజేంద్రనగర్ అత్తాపూర్ నివాసి, యువజన కాంగ్రెస్ రం గారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి నియమితులైనారు. ఈ సందర్భంగా కొండకళ్ల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ, తనను పీసీపీ కో ఆర్డినేటర్ గా మూడు జిల్లాలకు నియమించిన ముఖ్యమంత్రి ఎ రేవంత్రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీపీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డిలకు కృ తజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# అన్నదాతలు ఆర్థికంగా ఎదిగేందుకు అధికారులు కృషి చేయాలి: కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11(నమస్తే ఉదయం) ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన ద్వారా అన్నదాతలు ఆర్థికంగా ఎదిగేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనకు జోగులాంబ గద్వాల జిల్లా ఎంపికవడంతో శనివారం ఢిల్లీలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించగా, గద్వాల ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, రైతులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని తిలకించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నేల సారవంతతను బట్టి రైతులు విభిన్న పంటలు వేసేలా ప్రోత్సహించడం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉత్పాదకత పెంచడం, అధిక దిగుబడులు సాధించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. వ్యవసాయ శాఖతోపాటు మత్స్య, పశుసంవర్ధక, ఉద్యానవన, నీటిపారుదల, బ్యాంకింగ్, తదితర 11 శాఖల సమన్వయంతో ఈ పథకాన్ని జిల్లాలో ముందుకు తీసుకు పోవడం జరుగుతుందన్నారు. పీఎండిడికేయూ ద్వారా






ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, గోదాముల నిర్మాణానికి సైతం అవకాశం ఉందన్నారు. గోదాములు నిర్మించడానికి నాబార్డ్ ద్వారా 50 సబ్సిడీ రుణాలు వస్తున్నందున గ్రామ, మండల స్థాయిలో కూడా ఔత్సాహికులు గోదాములు నిర్మించుకునేలా సంబంధిత అధికారులు ప్రోత్సహించాలన్నారు.జిల్లాలోని రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసే విషయంలో బ్యాంకర్లు ముందుండాలని, వ్యవసాయ రంగంలో జిల్లా ప్రగతి సాధించేందుకు దోహదపడాలని కోరారు. రైతులు సాయిల్ హెల్త్ కార్డును తీసుకొని వాటికి అనుగుణంగా ఎలాంటి పంటలు వేయాలో వ్యవసాయ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. ఒకే పంటపై దృష్టి సారించకుండా విభిన్న పంటలు సాగు చేస్తున్నప్పుడు ఉత్పాదకత పెరిగి ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉందన్నారు. జిల్లాలో జూరాల, నెట్టెంపాడు, సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా 2.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుండగా మరికొన్ని ప్యాకేజీ పనులు త్వరలోనే పూర్తి చేసి అదనంగా 40 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని రైతులకు ఈ ఏడాది రూ.500 కోట్లకు పైగా వ్యవసాయ రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రుణాల విషయంలోనూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. జిల్లాలో 50 ఎకరాల్లో వ్యవసాయ విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి మండలానికి 20 నుంచి 30 మంది రైతులను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది మిగతా రైతులకు స్ఫూర్తినివ్వాలని పేర్కొన్నారు. ప్రతి 15 రోజులకోసారి పథకం అమలు తీరుపై రివ్యూ నిర్వహించడం జరుగుతుందన్నారు. పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి దేశంలోనే జోగులాంబ గద్వాల జిల్లా మంచి ర్యాంకు సాధించేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఇన్చార్జి డిఏఓ జగ్గు నాయక్, ఏడీఏ సంగీతలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు

# రైతులు ఉద్యాన పంటలపై దృష్టి సారించాలి

### ఉపకులపతి డాక్టర్ రాజిరెడ్డి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి(ములుగు), అక్టోబర్ 11(నమస్తే ఉదయం) రైతులు ఉద్యాన , కూరగాయల పంటలపై దృష్టి సారించాలని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి సూచించారు. శనివారం సిద్దిపేట జిల్లా ములుగు లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం అధికారిక పరిపాలన కార్యాలయంలో విశ్వవిద్యాలయ అధికారులు, విద్యార్థులు స్థానిక రైతుల సమక్షంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభమైన ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన (పీఎండీడీకేవై) పథకం జాతీయ వ్యవసాయ విజ్ఞాన సముదాయం, పూసా, న్యూఢిల్లీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దండ రాజి రెడ్డి తన ప్రసంగంలో మాట్లాడుతూ... ఉద్యాన పంటల ఉత్పత్తి ఇప్పటికే 350 మిలియన్ టన్నులకు చేరిందని ఇది సాధారణ వ్యవసాయం కంటే ఎక్కువ అని రైతులకు ఆయన వివరించారు. రైతులను అవకాడో, కూరగాయల వంటి ఉద్యాన పంటలపై దృష్టి సారించాలని మామిడి పండ్లలో బ్యాకింగ్ వంటి పద్ధతులను పాటించి సహజ వ్యవసాయం చేయాలని, ఉద్యాన పంటల ద్వారా రైతులు ఎక్కువ ఉత్పత్తి మరియు ఉత్పాదకతల ద్వారా లాభదాయకం పొందుతారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ఇలాంటి మంచి పథకాలను రాయి తీలను వినియోగించుకొని రైతులు లాభాల దిశలో ఉండాలని ఆయన తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన ప్రసంగంలో మాట్లాడుతూ... వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడానికి, ఉత్పాదకతను పెంచడానికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి 100 జిల్లాలను ఈ పథకం లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తులు సెప్టెంబర్ 2025లో అందుబాటులోకి వస్తాయని, ఈ పథకం కింద 1.7 కోట్ల మంది రైతులు, ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన తెలిపారు. పీఎం-కిసాన్, పీఎంఎఫ్‌బీవై, పీఎంకేఎస్వై వంటి 36 వ్యవసాయ పథకాలను ఈ పథకం ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చామని ఆయన వివరించారు. ఈ (పీఎండీడీకేవై) పథకం వార్షిక బడ్జెట్ ₹24,000 కోట్లు, 2025-26 నుంచి 2030-31 వరకు ఆరు సంవత్సరాలకు మొత్తం ₹1.44 లక్షల కోట్లు ఖర్చు చేయనున్నారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా అమలు జరిగేలా జిల్లా స్థాయిలో జిల్లా ధన్-ధాన్య సమితిలను ఏర్పాటు చేశారు. ఈ సమితులకు జిల్లా కలెక్టర్ నేతృత్వం వహిస్తారు. సాగునీరు, నిల్వ సౌకర్యాలు, రుణాలు, శిక్షణ మరియు ఆధునిక సాంకేతిక మద్దతును అందించడం ద్వారా గ్రామీణ సమాజాలను బలోపేతం చేయడమే ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం. అదనపు వివరాలకు రైతులు స్థానిక వ్యవసాయ కేంద్రాలను లేదా ప్రభుత్వ వెబ్‌సైట్‌లను సంప్రదించవచ్చు. అనంతరం రైతులు ఉద్యాన శాస్త్రవేత్తలతో వివిధ అంశాలపై చర్చలు జరపడం జరిగింది. అందులో భాగంగా కరివేపాకు, మునగ వంటి ఇతర పంటలను కూడా ఇతర పంటలపై కూడా రైతులు దృష్టి సారించాలని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయ అధికారి డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ టి. సురేష్ కుమార్, డాక్టర్ ఎస్. మల్లేష్, సింధుజ డాక్టర్ జి. సతీష్ రైతులు, విద్యార్థులు, బోధన, బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందింపజేస్తుంది

### కూకట్ పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, అక్టోబర్ 11 (నమస్తే ఉదయం) క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందింప చేస్తుందని కూకట్ పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. శనివారం గుండ్లపోచంపల్లి శ్రీ కృష్ణ క్రికెట్ గ్రౌండ్ లో వీఎంఆర్ కాపు ప్రీమియర్ లీగ్ 2025 క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ ఏడిద అశోక్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రికెట్ ఆర్గనైజింగ్ కమిటీ ప్రేమ కుమార్ ని శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రేమ కుమార్ స్వయంగా మైదానంలోకి ప్రవేశించి ఆటగాళ్లతో కలిసి క్రికెట్ ఆడి, యువతకు ఉత్సాహం కలిగించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, ఆళ్ల నరేందర్, నూకల మల్లేశ్వరరావు, పాలంకి రామకృష్ణ, సాయిని మహేష్, కర్రీ లక్ష్మణ్ నాయుడు, గంధం నాని, పి.ప్రసాద్, యాళ్ళ సురేష్ తధితరులు పాల్గొన్నారు.

## పలుచోట్ల మంచినీటి సరఫరాకు అంతరాయం

హైదరాబాద్, అక్టోబర్ 11(నమస్తే ఉదయం) జలమండలి ఆధ్వర్యంలో హైదరాబాదు నగరానికి సరఫరా అవుతున్న మంచినీరు వివిధ మరమ్మత్తుల నిమిత్తం 13, 14 తేదీలలో సరఫరాలో అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు. కోదండాపూర్ నుంచి గొడకొండ్ల వరకు ఉన్న హైదరాబాద్ మహానగరానికి మంచినీటిని సరఫరా చేస్తున్న కృష్ణ డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ (కేడీడబ్ల్యూఎస్పీ) ఫేజ్- 3, పంపింగ్ మెయిన్ కి సంబంధించి 2375 ఎంఎం డయా పైప్‌లైన్‌పై భారీ నీటి లీకేజీని అరికట్టడానికి గానూ, ఎయిర్ వాల్వ్, గేట్ వాల్వ్, పనిచేయని వాల్వ్‌లను మార్చడం వంటి మరమ్మత్తు పనులను చేపట్టనున్నారు. ఈ పనులు 13 వ తేదీ నుండి సోమవారం ఉదయం 6 గంటల నుండి 14 తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు మొత్తం 36 గంటల పాటు ఈ పనులు కొనసాగుతాయి. అందుకోసం ఈ 36 గంటల వరకు కృష్ణ డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ ఫేజ్ – 3 రింగ్ మెయిన్ – 1 కింద ఉన్న రిజర్వాయర్ల పరిధిలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

**అంతరాయం ఏర్పడే ప్రాంతాలు**

గచ్చిబౌలి, కొండాపూర్, మాధాపూర్, అయ్యప్ప సొసైటీ, కావూరి హిల్స్.ప్రశాసన్ నగర్, ఫిల్మ్‌నగర్, జూబ్లీ హిల్స్, తట్టి ఖానా, భోజగుట్ట, షేక్‌పేట్, హకీంపేట్, కర్వాన్, మెహిదీపట్నం, ఆసిఫ్‌నగర్, గోల్కొండ, లంగర్ హౌస్,దుర్గా నగర్, బుద్వేల్, సులేమాన్ నగర్, గోల్డెన్ హైట్స్, 9 నంబర్, కిస్మత్‌పూర్, గంధంగూడ, బండ్లగూడ, శాస్త్రిపురం, అల్లబండ, మధుబన్, ధర్మసాయి (శంషాబాద్). సాహేబ్‌నగర్, ఆటోనగర్, సరూర్‌నగర్, వాసవి నగర్, నాగోల్, ఎన్‌టీఆర్ నగర్, వనస్థలిపురం, దేవేందర్ నగర్, ఉప్పల్.,స్నేహపురి, భారతనగర్, రాంపల్లి, బోడుప్పల్, చెంగిచెర్ల, మానిక్ చంద్, మల్లికార్జున నగర్, పీర్జాదిగూడ, పెద్దఅంబర్‌పేట్. నీటి సరఫరాలో అంతరాయం కలగనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

## మండల స్థాయి గేమ్స్‌లో ప్రతిభ కనబరిచిన వారికి జోనల్ స్థాయిలో అవకాశం

బుద్వేల్, అక్టోబరు 11 (నమస్తే ఉదయం) : 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాజేంద్రనగర్ మండల స్థాయి టోర్నమెంట్స్ లో గెలుపొందిన విజేతలకు శనివారం శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో బహుమతులను అం దజేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ పాల్గొన్నారు. అండర్ 14 బాల బాలికలు, అండర్ 17 బాల బాలికల కు ఈ నెల 9 నుంచి 11 వరకు శివరాం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడలలో పోటీలు జరిగాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జోనల్ స్థాయి ఆటల పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం ప్రధాన కార్యదర్శి జి.శరవణ్ కుమార్. శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్యానాయక్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి , స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ సెక్రటరీ గుగ్యానాయక్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కె. సుదర్శన్, కె. వెంకటయ్య, యాదగిరి, జనార్ధన్ చారి, జ్యోతి, రంగారెడ్డి, బాల సామిరెడ్డి లు పాల్గొన్నారు.



మండల స్థాయి స్కూల్ గేమ్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న ఎం ఈ ఓ శంకర్ రాథోడ్

# రోడ్డు కిరువైపులా ఉన్న 200 చెట్లను కాండం వరకు కొట్టివేయడంతో బోసిపోయిన రహదారి



కాండం వరకు కొట్టివేసిన చెట్లు



కాండం వరకు కొట్టివేసిన రోడ్డు పక్కన ఉన్న చెట్లు

బుద్వేల్, అక్టోబరు 11 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ లోని వ్యవసాయ పరిశోధన స్థానం (ఏఆర్ఐ) గేటు నుంచి కిధ్వాయ్ కాటేజ్ మలుపు వరకు రోడ్డు కిరువైపుల ఉన్న చెట్లను కాండం వరకు కొట్టివేయడంతో అవి బోసిపోయి కనిపిస్తున్నాయి. బ్యూటిఫికేషన్ లో బాగంగా చెట్లను కాండం వరకు కొట్టడం జరిగిందని అధికారులు చెబుతున్నప్పటికి అటుగా వెళుతున్న చాలా మంది అధికారుల నిర్వాహకానికి మండిపడుతున్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏపుగా పెరిగిన చెట్లను కొట్టడమేమిటని ప్రశ్నిస్తున్నారు. చెట్ల కొమ్మలు ఏపుగా పెరిగితే కొమ్మలను మాత్రం ట్రిమ్మింగ్ చేయాలని, ఇలా కాండం వరకు కొట్టివేస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. సుమారు 200 చెట్లను రోడ్డుకిరువైపుల కొట్టివేయడం తో ఆ రోడ్డు బోసిపోయి కనిపిస్తుంది.


**ప్రూనింగ్ చేస్తున్నాం: డాక్టర్ చంద్రశేఖర్, ఎఆర్ఐ హెడ్**

ఎ ఆర్ ఐ గేటు నుంచి కిద్వాయి కాటేజ్ వరకు రోడ్డుకు రెండు వైపుల ఉన్న చెట్లను ప్రూనింగ్ చేస్తున్నాం. అందులో భాగంగానే కాండం వరకు కొట్టివేశాం. చెట్ల కొమ్మలు గుబూరుగా పెరగడం తో ప్రమాదాలు కూడా జరిగే అవకాశాలు ఉన్నాయి. చెట్ల మధ్యలో గెర్డెనింగ్ చేపట్టాలని చూస్తున్నాం. కిద్వాయి కాటేజ్ రహదారి కావడంతో ఈ రహదారిని మరింత అందంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో బాగంగానే చెట్లను కాండం వరకు కొట్టి వేస్తున్నాం. మళ్లీ ఆ చెట్లు చిగురించి కొమ్మలు వస్తాయి.



## నేడు విద్యుత్ లేని ప్రాంతాలు

రాజేంద్రనగర్, అక్టోబర్ 11 (నమస్తే ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని జై భవాని విద్యుత్ ఫీడర్, మీనాక్షి విద్యుత్ ఫీడర్, శాతం రాయి పారిశ్రామిక వాడ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శాతం రాయి పారిశ్రామిక వాడ, జై భవాని గల్లి, గోద్రెజ్ రాంకీ రోడ్ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, జలపల్లి, శివాజీ నగర్ పారిశ్రామిక వాడ ప్రాంతాలలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



## నేడు గగన్ పహాడ్, కాటేదాన్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్, అక్టోబర్ 11(నమస్తే ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని జై భవాని విద్యుత్ ఫీడర్, మీనాక్షి విద్యుత్ ఫీడర్, శాతం రాయి పారిశ్రామిక వాడ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శాతం రాయి పారిశ్రామిక వాడ, జై భవాని గల్లి, గోద్రెజ్ రాంకీ రోడ్ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, జలపల్లి, శివాజీ నగర్ పారిశ్రామిక వాడ ప్రాంతాలలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**కాటేడాన్ లో...**

కాటేడాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో ఆదివారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు దుర్గ నగర్ విద్యుత్ ఫిట్టర్ పరిధిలో గల ప్రాంతాలైన దుర్గా నగర్, దుర్గా హిల్స్, టీఎన్జీవో కాలనీ, అయ్యప్ప స్వామి ఆలయం, మైలార్దేవ్పల్లి కల్లు కాంపౌండ్, స్వప్న టాకీస్ ప్రాంతం, గణేష్ నగర్ శాంతినగర్, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కాటేదాన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో విశ్వకర్మ ఇంజనీరింగ్, బ్యాటరీ కంపెనీ, బసప్ప హొటల్ లేన్, హనుమాన్ టెంపుల్ ప్రాంతం మినార్ హొటల్ ప్రాంతం, స్వప్న థియేటర్ ప్రాంతంలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



## జిల్లా అధ్యక్షులు నియామకం కోసం ఏఐసీసీ ప్రక్రియ ప్రారంభం

### మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏఐసీసీ అబ్జర్వర్ గా అంజలి నిమ్బల్కర్

కూకట్‌పల్లి, అక్టోబర్ 11 (నమస్తే ఉదయం)తెలంగాణ రాష్ట్రంలో జిల్లా అధ్యక్షులు నియామకం కోసం ఏఐసీసీ ప్రక్రియ ప్రారంభించింది. ఈ మేరకు పార్టీ అధినాయకత్వం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏఐసీసీ అబ్జర్వర్ గా అంజలి నిమ్బల్కర్ ను నియమించింది. అంజలి అధ్యక్షతన శనివారం మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఆశావహుల నుంచి అంజలి దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం అభ్యర్థుల సీనియారిటీ, సిన్సియారిటీ నిజాయితీ మేరకు అర్హులైన వారిని జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. జిల్లా నాయకులతోను ఆమె ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ం

## చర్చి లిఫ్ట్ మొదటి అంతస్థు నుంచి పడి ఓ వ్యక్తి దుర్మరణం



మిట్ట నరసింహ

బుద్వేల్, అక్టోబరు 11 (నమస్తే ఉదయం) : మొదటి అంతస్తు నుంచి లిఫ్ట్ లోనుంచి క్రింద పడి ఓ వ్యక్తి మరణించాడు. ఈ సంఘటన శనివారం బుద్వేల్ కిష్టమ్మ గుట్ట లో గల న్యూ జెరుషలేం చర్చిలో జరిగింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. మహబూబ్ నగర్ కు చెందిన మిట్ట నర్సింహ్మా (47) బ్రతుకుదెరువు కోసం నగరానికి వచ్చి బుద్వేల్ లో ఉంటున్నాడు. శనివారం న్యూ జెరుషలేం చర్చిలో మొదటి అంతస్తు నుంచి లిఫ్ట్ లో క్రిందికి రావాలనుకున్నాడు. లిఫ్ట్ క్రిందికి రాకముందే డోర్ తీశాడు. కాలు లోపలకి పెట్టి లిఫ్ట్ క్రిందిభాగంలో పడిపోయాడు. ఈ ప్రమాదంలో మిట్ట నర్సింహ్మా అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న రాజేం ద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733